# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్షికోత్సవం 1996 - 2026


### నాలుగు నెలలుగా...

## చీకట్లో ఓ గ్రామం

**-విద్యుత్ కోసం కలెక్టర్‌కు... మాజీ మంత్రి రోజా విజ్ఞప్తి**



విజయపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గం లోని విజయపురం మండలం జంబాడ పంచాయతీ పరిధిలోని చిన్నజంపాడ గ్రామ ప్రజలు గత నాలుగు నెలలుగా విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సంభవించిన ఈదురుగాలులు, వర్షాలకు విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఆదివారం గ్రామాన్ని సందర్శించిన ఆమె స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. నాలుగు నెలలు గడిచినా ఎమ్మెల్యే భానుప్రకాష్, విద్యుత్ శాఖాధికారులు పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. కరెంట్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని తెలిపారు. చీకట్లో విష పురుగులు, పాముల సంచారానికి బయట తిరగలేక తాము తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారన్నామని గ్రామస్తులు రోజా దగ్గర వాపోయారు. ఇప్పటికే పలువురు ఆస్పత్రుల పాలయ్యారని తెలిపారు. నాలుగు నెలలుగా గ్రామస్తులు చీకట్లో మగ్గుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు, భద్రతకు సంబంధించిన అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం అధికారులకు తగదని హెచ్చరించారు. ఈ సమస్యపై కలెక్టర్ వెంటనే స్పందించి చిన్న జంపాడ గ్రామానికి త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరారు.

## ఈత తెచ్చిన విషాదం

**- నీట మునిగితీవ్ర అస్వస్థత..ఆపై మృతి - దిబ్బరేవులులో ఘటన**
**-మృతుడు తమిళనాడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి**



కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త: స్నేహితుడి వివాహం కోసం తమిళనాడుకు వచ్చిన యువకులు సరదాగా విహారయాత్రకంటూ వచ్చి ఈతకు దిగగా ఓ యువకుడు నీట మునిగి తీ వ్ర అస్వస్థతకు గురికాగా అతన్ని ఆస్పత్రికి తరలించగా అక్కడ యువకుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఈసంఘట నకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. చెన్నై నగరంలోని మైండ్‌గేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కాంచీపురంకు చెందిన భారతీదాసన్ (27)తో సహా మరో ఏడుమంది తమిళనాడులోని కాట్పాడిలో స్నేహితుడి వివాహంకు హాజరయ్యారు. అనంతరం అక్కడనుంచి వాణియం బాడిలో ఉ ంటున్న తమ స్నేహితుడు గురుజ్ఞాన కుమార్ ఇంటికి వచ్చిన అనంతరం వీరంతా సరదాగా విహారయాత్ర నిమిత్తం ఇనో ్నవా వాహనం (టిఎన్ 19 5527)లో నలభై కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం మండలం నాయనూరు పంచాయతీ దిబ్బరేవులు అటవీ ప్రాంతంకు చేరుకున్నారు. ఇక్కడ ఉన్న నీటిలో ఈత కొట్టేందుకు స్నేహితులు దిగారు. అయితే నీటిలోతును సరిగ్గా అంచనా వేయలేకపోయిన భారతీదాసన్ నీట మునిగాడు. ఇది గమనించిన స్నేహితులు అతన్ని ఎలాగోలా ఒడ్డుకు చేర్చారు. హుటాహుటిన అతన్ని చికిత్స నిమిత్తం కుప్పం కెసి ఆస్పత్రికి తరలించారు. వైద్యులు భారతీదాసన్‌ను పరిశీలించి అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటన తీవ్ర విషాదం తీసుకువచ్చింది. కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### అత్యంత ఆధునీకరణ భూ పరిశీలన కోసమే...

## ఉపగ్రహం ఈవోఎస్ 05



ప్రయోగానికి సిద్ధమౌతున్న జిఎస్ఎల్వి ఎఫ్ 17 రాకెట్




సూళ్లూరుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త: శ్రీహరికోటలోని రెండవ లాంచ్ ప్యాడ్ నుంచి సెప్టెంబర్ నాలుగో తేదీన ప్రయోగించనున్న జిఎస్ఎల్వి ఎఫ్ 17 రాకెట్ ద్వారా అత్యంత ఆధునీకరణతో కూడిన భూ పరిశీలన ఉపగ్రహం ఈవో ఎస్05ను కక్షలోకి ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టనున్నారు. 2021వ సంవత్సరంలో ప్రయోగించిన జి సాట్ 1 ప్రయోగం విఫలం కావడంతో ప్రస్తుతం అప్పట్లో జరిగిన ప్రయోగంలో సాంకేతిక లోపాలను అధికమించి జి సాట్ 1 మిషన్‌కు ప్రత్యామ్నాయంగా ఈవో ఎస్ 05ను రూపొందిం చారు. ఈ ఉపగ్రహం భారతదేశపు ప్రథమ ఇమేజింగ్ ఉపగ్రహం. సాధారణ ఉపగ్రహాలు భూ పరిశీలనతో పాటు భూమి చుట్టూ తిరుగుతూ నిర్దేశించిన సమయాల్లోనే ఒక ప్రాంతంలో నిఘా వేస్తాయి. కాగా ఈవోఎస్ 05 ఉపగ్రహం మాత్రం భూమికి సమాం తరంగా తిరుగుతూ 24 గంటలు నిరంతరం భారత ఉపఖండాన్ని పర్యవేక్షిస్తుంటుంది. ఈ ఉపగ్రహ బరువు 1,117 కేజీలు, రోదసీలో 36000 కిలోమీటర్ల ఎత్తు నుంచి తన సేవలను అందిస్తుంది.

**- అత్యంత వేగవంతమైన చిత్రాలు**

ఈ ఉపగ్రహం ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి కావలసిన నిర్దిష్ట ప్రాంతాన్ని అలాగే ప్రతి 30 నిమిషాలకు ఒకసారి భారతదేశ భూభాగాన్ని హై రిజల్యూషన్ తోచిత్రీకరించి భూమికి పంపగల సామర్థ్యం ఉంది. సరిహద్దు భద్రత విషయంలో దేశ సరిహద్దుల్లో కదలికలను నిరంతరం పరిశీలిస్తూ రక్షణ రంగానికి వ్యూహా త్మక సమాచారాన్ని అనుకున్న సమయానికి అందజేయడం ఈ ఉపగ్రహ ప్రత్యేకత. విపత్తు నిర్వహణలో తుఫానులు, వరదలు, అడవుల్లో కార్చిచ్చు, కొండ చరియలు విరిగిపడడం వంటి విపత్తులను ముందుగానే పసిగట్టి సమాచారాన్ని చేరవేస్తుంది. వ్యవసాయ, పర్యావర్ణనకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని సేకరించి చేరవేస్తుంది.అలాగే ఈ ఉపగ్రహంలో కార్టోశాట్ 2ఎ తరహాలో 700 మి.మి రిట్చి క్రిటియన్ టెలిస్కోప్‌ను అమర్చారు. వివిధ కాంతి తరంగాలలో అత్యంత నాణ్యత తో చిత్రాలు తీయడానికి అనువైన వినూత్న డిటెక్టర్లు పేస్ట్ అనే యాంటీనాలను ప్రత్యేకంగా అమర్చారు. ఈ ప్రయోగం విజయవంతమైతే భారత అంతరిక్ష పరిశోధన రంగం అత్యంత ఆధునికతతో కూడిన భూ పరిశీలన ఉపగ్రహాన్ని ప్రప్రథమంగా రోదసీలోకి పంపినట్లు అవుతుంది.

### స్వర్గీయ పిఆర్ మోహన్ కుటుంబానికి...అరుదైన గౌరవం

### తన చేతుల మీదుగా...

## వరునికి మాంగల్యాన్ని అందించిన సిఎం



వరునికి తాళి అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం మాజీ శాప్ చైర్మెన్ దివంగత నాయకుడు పిఆర్‌మోహన్ కుమార్తె వివాహానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. స్వర్గీయ పిఆర్ మోహన్ భౌతికంగా లేకున్నా, ఒక క్రమశిక్షణ గల నాయుడుగా తెలుగుదేశం పార్టీ అధినేత మనస్సులో స్థానం పదిలపచుకొన్నారు. దీనికి గుర్తింపుగానే ముఖ్యమంత్రి ఆయన కుమార్తె వివాహానికి హాజరై ఆ కుటుంబాన్ని ఆనందపరవశం చేశారు. ముఖ్యమంత్రి రాకతో కళ్యాణ మండపంలో సందడి చోటు చేసుకుంది. మూహూర్తం సమయానికి సంప్రదాయబద్దంగా జీలకర్ర బెల్లంను వధూవరులకు వేదపండితులు అందించారు. అయితే వివాహ తంతులో ప్రధాన ఘట్టం ముగియటంతో మాంగల్యధారణ సిఎం వస్తే అంటూ నిలిపి వేసారు. దాంతో ముఖ్యమంత్రి కోసం వివాహానికి హాజరైన అతిధులు, బంధువులు నిరీక్షించారు. మధ్యాహ్నం 12.30గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళ్యాణ మండపం వద్దకు వచ్చారు. ఆయనకు పిఆర్ మోహన్ సతీమణి ఇందిరపవార్, కుమారుడు నైమిత్ పవార్‌లతో పాటు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. పుష్కర



లగ్నం 11.15-11.22 మధ్య కాగా ముఖ్యమంత్రి కళ్యాణ మండపం వద్దకు మధ్యాహ్నం 12.20 గంటలకు వచ్చారు. దాంతో కళ్యాణ శోభ చోటు చేసుకుంది.

**మాంగల్యాని అందించిన సిఎం:**

పిఆర్ మోహన్ కుమార్తె డింపుల్, రాజేష్‌ల వివాహానికి ముఖ్యఅతిధిగా వచ్చిన చంద్రబాబు నాయుడు వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా సంప్రదాయబద్దంగా శాస్త్రోక్తంగా తాళి బొట్టును అందించి, ఆశీర్వదించారు. మాంగల్యధారణ గావించి, వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్బంగా కుటుంబ సభ్యులతోనూ, వేదికమీద ఉన్న ప్రతి ఒక్కరిని సిఎం పలకరిస్తూ, ఎంతో సంతోషంగా సుమారు 25 నిముషాలు గడిపారు. వేదపండితులను, అర్చకులను వ్యాఖ్యాతను పేర్లు తెలుసుకొని మరీ పలకరించారు. పట్టణంలోని సిసిఎన్ కళ్యాణ మంపంలో వివాహ సంబరాలకు ముఖ్యఅతిధిగా హజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వధూవరులు పాదాభివందనాలు చేసారు. ముఖ్యమంత్రి ఏమాత్రం విసుగుచెందక ప్రతి ఒక్కరిని ఆశీర్వదించారు. కళ్యాణమండపంలో ఉన్న వారికి తన హాజరోణిలో చేయి ఊపుతూ చిరు నవ్వుతో అభివాదం చేసారు. ఆయనతో పాటు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆయన సతీమణి రిషితారెడ్డిలున్నారు. నూతన వధువరులను ఆశీర్వదించిన వారిలో మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు మాజీ మున్సిపల్ చైర్మెన్ శాంతారాంజెపవార్ కుమార్తె డాక్టర్ అర్చన దంపతులు, పట్టణ ప్రముఖులున్నారు.

### తిరుపతిలో జనం...

## రోడ్డు మూసివేత!

**-టిటిడి ప్రజల మొర వింటుందా!?**

తిరుపతి,ఆగస్టు 30ప్రభాతవార్త: తిరుపతి నగరంలోని గాంధీపురం, దాసరి మఠం, గోపాల్‌రాజు కాలనీ, యాదవ కాలనీ, పళణి థియేటర్ ప్రాంతాలను కలిపే రహదారిని మూసివేయడం సమంజసం కాదని స్థానికులు మండిపడుతున్నారు. గతంలో ఉన్న విధంగా యధావిధిగా రోడ్డను కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు నివసిస్తున్నాయని, సుమారు 10 వేల మందికి పైగా ప్రజలు తమ రోజువారీ అవసరాల కోసం ఈ ప్రాంతాల మధ్య అనుసంధానంగా ఉన్న రహదారిని మూసివేయాలను కోవడం అనాలోచిత చర్య అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరుకు మార్గాలు, సరైన రహదారి లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందుకోవడానికి కూడా సరైన మార్గం లేకపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. ప్రజల రాకపోకల కష్టాలను తగ్గించేందుకు గతంలో ఈ ప్రాంతంలో కొత్త రహదారి ఏర్పాటుపై చర్యలు చేపట్టారు. ఆ ప్రతిపాదన ఎవరి హయాంలో వచ్చింది అన్నది ఇప్పుడు ప్రధాన అంశం కాదని, ప్రస్తుతం వేలాది మంది ప్రజలకు ఆ రహదారి అవసరమా అన్నదే ముఖ్యమని సిపిఎం నేతలు కూడా స్థానికులకు మద్దతు పలుకుతున్నారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని సిపిఎం పేర్కొంది. ఇప్పటికే ఉన్న రాకపోకల సమస్యకు పరిష్కారం చూపకుండా మార్గాలను మరింత పరిమితం చేయడం ప్రజల జీవనాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా, స్థానికుల అవసరాలు భవిష్యత్ పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని సిపిఎం సూచించింది.

## ట్రాఫిక్ నిబంధనలకు తూట్లు!

**-సూచిక బోర్డులను లెక్కచేయని హోటల్ యాజమాన్యం**
**-అధికారులు స్పందించి కట్టడి చేయాలని స్థానికుల డిమాండ్**




రేణిగుంట, ఆగస్టు 30 ప్రభాతవార్త : రేణిగుంట పట్టణ నడిబొడ్డున తిరుపతి మార్గంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న ఓ హోటల్ వద్ద నిత్యం చోటు చేసుకుంటున్న అస్త వ్యస్త పార్కింగ్ ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు సూచిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ.. వాటిని పట్టించుకోకుండా హోటల్‌కు వచ్చే వందలాది వాహనాలను రోడ్డుపైనే నిలిపివేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీ, కాఫీల కోసం వచ్చే వాహనాలు రహదారిపై ఇష్టాను సారంగా నిలిపిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటమే కాకుండా, పాదచారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హోటల్ ఎదుట వాహనాలను అస్తవ్యస్తంగా నిలపడం వల్ల గతంలో పలుమార్లు చిన్నా, పెద్దా ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనాల ఢీకొనడంతో వివాదాలు తలెత్తిన సందర్భాల్లో పోలీసులు కేసులు నమోదు చేసిన ఘటనలు కూడా ఉన్నాయనేది జగమెరిగిన సత్యం. అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు హోటల్ యాజమాన్యం కనీసం సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనాలను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు. వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న హోటల్ యాజమాన్యం తమ వద్దకు వచ్చే వినియోగదారుల వల్ల ప్రజలకు అసౌకర్యం, రహదారి భద్రతకు ముప్పు కలగకుండా బాధ్యత వహించాల్సిన అవసరం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.సదరు హోటల్ యాజమాన్యం రేణిగుంట మండలం లోని పలు ప్రాంతాల్లో హోటళ్లను నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లోనూ పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రహదారిపై వాహనాల పార్కింగ్ కారణంగా అత్యవసర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడితే పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. గతంలో రహదారి భద్రతకు సంబంధించిన విషాద ఘటనలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సూచికలను ఉల్లంఘించే వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, హోటల్ పరిసరాల్లో వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే హోటల్ యాజమాన్యంతో సమావేశమై ప్రత్యామ్నాయ పార్కింగ్ ఏర్పాట్లు చేయించి, రహదారిపై వాహనాలు నిలవకుండా కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ప్రాణ భద్రత, రహదారి భద్రత విషయంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీయొచ్చు.

### భూగర్భజలాల పెంపే లక్ష్యంగా ...

### విబిజిరామ్‌జీ పథకంలో

## ట్రెంచ్‌లు, నీటికుంటల నిర్మాణాలు

**- రైతులకు చేదోడుగా పళ్లతోటల పెంపకంకు ప్రోత్సాహం**
**- ఎల్‌నినో ప్రభావంతో ఉపాధి కూలీలకు భరోసా !!**



విబిజిరామ్‌జీ పథకంలో ట్రెంచ్‌లు తవ్వుతున్న కూలీలు

కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మక ంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబిజిరామ్‌జీ) పథకంలో భాగంగా భూగర్భజలాల పెంపు లక్ష్యంగా పనులు చేయాలని నిర్దేశించారు. ఈ పథకంలో చేపడుతున్న పనులు చాలావరకు గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భజలాలను పెంచడం, నీటిని నిల్వ ఉంచేలా చర్యలు చేపట్టారు. ప్రధానంగా విబిజిరామ్‌జీ పథకంలో కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాల్లో ట్రెంచ్‌లు (కందకాలు) నిర్మించే పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు పడితే నీరు కిందనే ఉన్న ట్రెంచ్‌ల్లో చేరి నీరు నిల్వ ఉండేలా ఈ పనులు జరుగుతున్నాయి. ఒక మీటరు లోతు ఒక మీటరు వెడల్పుగా ఈ ట్రెంచ్‌లను నిర్మిస్తున్నారు. దీంతో పాటు ఫారంప ండ్స్ (నీటికుంటలు) సైతం పెద్ద ఎత్తున నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఈ పనుల ద్వారా వర్షపు నీటిని నిల్వ ఉంచే అవకాశం ఉంటుంది. నీటికుంటల్లో చేరే నీటిని సమీప రైతులు కూడా సద్వినియోగం చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. అదేవిధంగా కాలువల్లో పూడిక తీత పనులు సైతం చేపడుతున్నారు.

**రైతులకు పళ్లతోటలపెంపకంలో ప్రోత్సాహం :**

విబిజిరామ్‌జీ పథకంలో భాగంగా పళ్లతోటలు సాగు చేయదలచుకున్న రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ప్రధానంగా రైతులు మామిడి, దానిమ్మ, సపోటా, కొబ్బరి, అల్లనేరేడు, చింత, డ్రాగన్ ఫ్రూట్, జామ తదితర పళ్ల తోటలను పెంచుకునే అవకాశం కలుగుతోంది.

**ఎల్‌నినో ప్రభావంతో కూలీలకు భరోసా :**

ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణ వర్షపాతం సైతం నమోదు కాకపోవడంతో వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టాయి. ఇలాంటి తరుణంలో కూలీలకు విబిజిరామ్‌జీ పథకం ఓ భరోసాగా మారిందనే చెప్పాలి. ఈపథకంలో పనులు చేసే ప్రతి కూలీకి రోజుకు రూ 312ల కూలీ గిట్టుబాటుగా కల్పించాల్సి ఉంది. అయితే కూలీలు చేసే పనులను బట్టి కూలీ చెల్లిస్తారు. ఈ పథకంలో కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పిస్తారు. కాగా విబిజిరామ్‌జీ పథకంలో పనులు చేపట్టే కూలీలకు ఫేస్ రికగ్నైజేషన్ తప్పనిసరి.

## మద్యం విక్రయాల్లో...అధికలు

**-క్వార్టర్ బాటిల్‌పై రూ.10 వరకు అదనపు భారం..?**
**-నిద్ర మత్తులో ఎక్సైజ్ అధికారులు-తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్**



నాగలాపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని సత్యవేడు, నాగలాపురం మండలాలు, చుట్టు పక్కల ప్రాంతాల్లోని కొన్ని మద్యం దుకాణాల్లో నిర్ణయించిన ధరల కంటే అధికంగా నగదు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని దుకాణాల్లో క్వార్టర్ బాటిల్‌పై నిర్ణయించిన ధరలకు అదనంగా రూ.10 వరకు వసూలు చేస్తున్నట్లుపలువురు వినియోగ దారులు ఆరోపిస్తున్నారు. మద్యం కొనుగోలు చేసే సమయంలో అదనపు మొత్తాన్ని చెల్లించక తప్పడం లేదని వారు వాపోతున్నారు.

**ధర ఒకటి, వసూలు మరొకటి:**

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా మద్యం విక్రయించాల్సి ఉన్నప్పటికీ, కొన్ని దుకాణాల్లో మాత్రం ధరల విషయంలో నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాటిల్‌పై ముద్రించిన, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా నగదు వసూలు చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. చిన్న మొత్తమే కదా అని చాలా మంది ప్రశ్నించకుండా చెల్లించి వెళ్లిపోతుండడంతో ఈ వ్యవహారం కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.

**ప్రతి బాటిల్‌పై అదనపు వసూళ్లా:**

ఒక్కో బాటిల్‌పై అదనంగా రూ.10 వసూలు చేస్తే రోజుకు వందలాది బాటిళ్ల విక్రయాల ద్వారా వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. మద్యం కొనుగోలు చేసే సమయంలో బిల్లులు ఇవ్వడం, నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించడం వంటి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని వారు అంటున్నారు.

**ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారు:**

మద్యం దుకాణాల్లో ధరల ఉల్లంఘనలపై ఎక్సైజ్ శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అధిక ధరల వసూళ్లపై అధికారులు దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వస్తాయని స్థానికులు చెబుతున్నారు.

**ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి:**

సత్యవేడు, నాగలాపురం ప్రాంతాల్లోని మద్యం దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. దుకాణాల్లో విక్రయిస్తున్న మద్యం ధరలు, బిల్లుల జారీ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అనుగుణంగా విక్రయాలు జరుగుతున్నాయా...? అనే అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యాపారస్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మద్యం విక్రయాల్లో అధిక ధరల వసూళ్లపై ప్రజల నుంచి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితిని పరిశీలిం చాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమా అనే విషయాన్ని తేల్చేందుకు సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ధరల పట్టికను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. వినియోగదారుల నుంచి అదనపు నగదు వసూలు చేస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## క్రీడలు...మార్షల్ ఆర్ట్స్‌తో ఆరోగ్యకర జీవితం

-కుప్పంలో ఘనంగా 3కె కరాటే రన్

-పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు



**కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిని నేర్చుకుంటే ఆరోగ్యకరమైన జీవితం సాధించవచ్చని పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో 3కె కరాటేరన్ కార్యక్రమంను కడ కార్యాలయం వద్ద ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల చెన్నైలో జరిగిన వరల్డ్ రికార్డ్ కరాటే ఈవెంట్‌లో కుప్పం నుంచి 23మంది విద్యార్థులు పాల్గొనడం గర్వకారణం అన్నారు. శారీరక ఆరోగ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశంతో ఈ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సలహాదారు మహేష్, కరాటే మాస్టర్ ఏకాంబరం, మాజీ ఎంపిపి డాక్టర్ వెంకటేష్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సెల్వం, సభ్యులు జయరాంనాయుడు, ప్రసాద్, డాక్టర్ సంజీవ్, పిఇటి స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి యువకుడికి తీవ్రగాయాలు

**కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
మండలంలోని నాయనూరు - పెద్దవంక మార్గంలో ఉన్న మలుపు వద్ద ఓ ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కంగుంది ఎస్సీ కాలనీకి చెందిన బాబు, మంజు అనే యువకులు ట్రాక్టర్‌లో వెళ్లుండగా మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో బాబుకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కుప్పం ఆస్పత్రికి ఆపై తిరుపతి స్విమ్స్‌కు తరలించినట్లు మాజీ సర్పంచ్ ధనశేఖర్ తెలిపారు. బాబు వీపుభాగంలో తీవ్రగాయాలైనట్లు తెలిపారు.

## నేడు పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకుంటే వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిశీలించడానికి పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటారని ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు.

## భార్య కాపురానికి రాలేదని

– మద్యం మత్తులో చేతివేలుని కోసుకున్న భర్త

**రామకుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



భార్య కాపురానికి రాలేదని ఓ భర్త తన చేతివేలుని కోసుకున్న సంఘటన ఆదివారం మండలంలోని బళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని గాంధీనగరంకు చెందిన మంజునాథ్ (35)కు బళ్ల గ్రామంకు చెందిన సరితతో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు సంతానం. ఇటీవలి కాలంలో మంజునాథ్ మద్యం, గంజాయి, చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. తరచూ భార్యతో తగువులు పెట్టుకునేవారు. ఈ నేపథ్యంలో సరిత పిల్లలను తీసుకుని తన పుట్టిల్లు చేరింది. అయితే మంజునాథ్ అప్పుడప్పుడూ అత్తారింటికి వెళ్లి భార్యను కాపురానికి రమ్మని గొడవలు చేసేవాడన్నారు. ఆదివారం ఉదయం మద్యం సేవించిన మంజునాథ్ బళ్ల గ్రామంలో తన అత్తగారింటికి వెళ్లి భార్యను కాపురానికి రావాలని లేకుంటే ఆత్మహత్య చేసుకుంటానని పేర్కొన్నాడు. వెంటనే తన వద్ద ఉన్న కత్తితో చేతివేలిని కోసుకుని అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఈసంఘటనపై సరిత రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## దానాపూర్ - బెంగళూరు స్పెషల్ ఇక డైలీ ఎక్స్‌ప్రెస్

– రేపటినుంచి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సేవలు

**కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
కర్ణాటక రాజధాని బెంగళూరు నగరం నుంచి బీహార్ రాష్ట్రం దానాపూర్ మధ్య ప్రస్తుతం తిరుగుతున్న స్పెషల్ ట్రైన్ సెప్టెంబర్ 1నుంచి డైలీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌గా మారింది. దీనికి సంబంధించి రైల్వే అధికారులు టైం టేబుల్‌ను ప్రకటించారు. ఈ రైలు ఎపిలోని విజయవాడ, ఒంగోలు, గూడూరు మీదుగా కాట్పాడి, జోలార్‌పేట, కుప్పం మార్గంలో బెంగళూరు చేరుతుంది. సెప్టెంబర్ 1న ఈ రైలు మధ్యాహ్నం 2.45గంటలకు దానాపేర్‌లో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2.30గంటలకు బెంగళూరు చేరుతుంది. సెప్టెంబర్ 3న గురువారం నుంచి రోజూ రాత్రి 11.50గంటలకు బెంగళూరునుంచి ఈ రైలు బయల్దేరి మరుసటి రోజు అర్ధరాత్రి 12.15గంటలకు దానాపూర్ చేరుతుంది. వైట్‌ఫీల్డ్, బంగారుపేట, జోలార్‌పేట, కాట్పాడి, పెరంబూర్, గూడూరు, ఒంగోలు, విజయవాడ, వరంగల్, బల్హార్షా, చంద్రాపూర్, సేవా గ్రామ్, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌సపూర్, సత్నా, ప్రయాగ్ రాజ్ చయోకీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, బక్సర్, ఆరా మీదుగా ఈ రైలు దానాపూర్ వరకు ప్రయాణిస్తుంది. అయితే ఈ రైలుకు కుప్పంలో సైతం స్టాపింగ్ కేటాయిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

## సమిష్టిగా అభ్యర్థులను గెలిపించుకుందాం

-టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి




**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికలలో సమిష్టిగా పనిచేసి అభ్యర్థులను విజయవంతంగా గెలిపించుకోవాలని టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి అన్నారు. ఆదివారం రాఘవరాజపురంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి ఎవరైనా గెలుపు సాధించాలని, విభేదాలను అన్నిటిని పక్కనపెట్టి అభ్యర్థి కోసం కృషిచేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. అభ్యర్థి టిడిపి అయిన, బిజెపి అయినా, జనసేన అయిన మనస్పర్ధలను పక్కనపెట్టి గ్యారంటీగా అభ్యర్థిని గెలిపించుకొని విజయవంతంగా విజయాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాలనుసారం నియోజకవర్గంలో కూటమికి చెందిన అభ్యర్థులను విజయవంతంగా గెలిపించుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరిపై బాధ్యతగా నియమ నిబంధనలను ఉంచారని, అభ్యర్థి గెలుపు విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో కూటమికి చెందిన అభ్యర్థులను గెలిపించినప్పుడే రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు అవుతాయని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తల పాత్ర ఎన్నికల సన్నద్ధత అంశాలపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ పరిస్థితిని తెలుసుకొని ప్రజలతోపాటు వస్తున్న సమస్యలు, స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన ప్రత్యేకంగా చర్చించారు. పార్టీ కార్యక్రమాలను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లాలని రూపానంద రెడ్డి తెలియజేశారు. గ్రామాలలో పార్టీకి సంబంధించిన కార్యకలాపాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రతి కార్యకర్త ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించాలని రూపనంద రెడ్డి అన్నారు. పార్టీ కుటుంబంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని బహిరంగా విమర్శలకు తావివ్వకుండా నాయకులతో చర్చించి సమరక్షంగా సమస్యను చక్కదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, బీసీ నాయకులు కమతం నాగరాజు, గునిపాటి రాయుడు, బొక్కసం చలపతి, అడపాల బాలాజీ, చెన్నరాజుపోడు సుంకేసుల రెడ్డి బాబు, వేమన సుబ్రహ్మణ్యం నాయుడు, వాసుదేవ రెడ్డి, బండి కిష్టయ్య, పందేటి వెంకటరామరాజు, గడికోట సుబ్బరాయుడు తోపాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అపోలోలో పీఓకస్ వర్క్‌షాప్ ప్రారంభం



**చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
చిత్తూరు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(ఎఐఎంఎస్ఆర్) అనస్థీషియాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రాసౌండ్(పీఓకస్) సిఎంఈ వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌లో ఆపరేషన్ థియేటర్ నుండి అత్యవసర చికిత్స వరకు కచ్చితమైన నిర్ణయాలకు అవసరమైన అల్ట్రాసౌండ్ వినియోగంపై వైద్యులకు శిక్షణ ఇచ్చారు. ఎఐఎంఎస్ఆర్ ఉన్నత అధికారులు ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ధారణలో అల్ట్రాసౌండ్ కీలకమని పలువురు వైద్యాధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ సునీల్ ఎన్‌నోబాలజీపై వివరించగా, ఓం స్పర్శ్ ఆసుపత్రుల డాక్టర్ రాణా ప్రతాప్ సి లంగ్ అల్ట్రాసౌండ్ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే డాక్టర్ సంజన ఎయిర్‌వే అల్ట్రాసౌండ్‌పై అవగాహన కల్పించారు. అలాగే డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి బేసిక్ 2డి ఎకో, డాక్టర్ సంజీవ్‌కుమార్ ఎస్ ఈ-ఫాస్ట్ విధానం, డాక్టర్ మనోజ్ షాక్ పరిస్థితుల్లో పీఓకస్ వినియోగం, డాక్టర్ షమీమ్ వాస్క్యులర్ అల్ట్రాసౌండ్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బర్డ్ ఆసుపత్రి అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ శుభశ్రీ, తిరుపతి రుయా ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూరినేని శ్రీనివాస్, అపోలో ఆర్గనైజింగ్ ఛైర్‌పర్సన్, అనస్థీషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రాధా జె, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ డాక్టర్ ధనంజేయులు పి, పలువురు అధ్యాపకులు, వైద్యులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్ఇఇటి పిజీ-2026 రాత పరీక్ష

**చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



జిల్లాలో ఆదివారం నీట్ పిజి-2026 రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో చిత్తూరు ఎస్వీ సెట్ కళాశాల, పలమనేరు మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల, ద్రవిడ యూనివర్సిటీల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో నీట్ పిజి-2026 రాత పరీక్ష జరిగింది. ఈ రాత పరీక్షకు 594 మంది అభ్యర్థులు హాజరు కావాల్సివుండగా స్వల్ప సంఖ్యలో విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. చిత్తూరు ఎస్వీ సెట్ పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ తీరును ఆపరేషన్స్ ఎఎస్పీ ఎస్ షాను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసు భద్రత ఏర్పాట్లను ఎఎస్పీ ఎస్.షాను పరిశీలించి విధుల్లో వున్న పోలీసులకు పలు సూచనలు జారీ చేశారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి



**పలమనేరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నవాజ్ జాకీర్ హుసేన్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పలమనేరు నియోజకవర్గం స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులు. కార్యకర్తలు సైనికుల వలె పోరాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ. ప్రధాన మంత్రి . రాష్ట్రంలో వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి కావాలని పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావాలనీ వచ్చే అన్ని ఎన్నికల్లోనూ విజయభేరి మో గించాలని కొట్టారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు యూసఫ్. జిల్లా ఆర్గనైజింగ్ రహీంఖాన్. నాయకులు రషీద్. రహమదుల్లా. హయత్. పలమనేరు టౌన్ అధ్యక్షుడు సిరాజ్. ముభారక్. ఖాదర్ భాష. సుబ్రమణ్యం. సమీర్. సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీట్ పిజి పరీక్షలు




**కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
నీట్ పి.జి. పరీక్షలు ద్రవిడ వర్సిటీ, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ద్రవిడ వర్సిటీలో మొత్తం 80మందికి గాను 79మంది విద్యార్థులు, కెఇసిలో 214మందికి గాను 211మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ద్రవిడ వర్సిటీ విసి ఆచార్య ఎంసి మల్లయ్య, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీఓ షేక్ మహ్మద్ హుసేన్ పరిశీలించారు. డిఎస్పీ పార్థసారథి నేతృత్వంలో అర్బన్ సిఐ సయ్యద్ హోషం, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్‌లు పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## కంటిచూపు ప్రసాదించడం పుణ్యకార్యం

– 125మందికి కళ్లద్దాలు పంపిణీ

**కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం ప్రాంతంలో కంటిచూపు లేని పేద ప్రజలకు కంటిచూపు ప్రసాదించడం పుణ్యకార్యం అని సిఎం పిఎ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం సాయిమాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, చెన్నై శంకర నేత్రాలయ అధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసుకున్న 125మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిచూపు లేనివారికి ఉచితంగా ఆపరేషన్లు జరిపి అనంతరం కంటి అద్దాలు పంపిణీ చేయడం పట్ల ట్రస్ట్ నిర్వాహకులు డిఎన్ జగదీష్‌బాబును అభినందించారు. అనంతరం సిఎంపిఎ శ్రీకాంత్‌ను ఘనంగా సత్కరి ంచారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## గణనాధుని దర్శించుకున్న ఎలమంచిలి ఎమ్మెల్యే



**కాణిపాకం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
ఎలమంల్యే సుందరపు విజయ్‌కుమార్ ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన స్పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్‌లను ఆర్థికంగా ఆదుకోవాలి

**తవణంపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



జిల్లాలోని ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్‌లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్ల అసోసియేషన్ కార్యదర్శి వి.శ్రీనివాసులు కోరారు. ఆదివారం తవణంపల్లె జడ్పీ ఉన్నతపాఠశాలలో మండలంలోని ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్ల అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాసులు మాట్లాడుతూ చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటున్న ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్‌లను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసంర ఎంతైనా వుందన్నారు.ఈమేరకు తమకు సబ్సిడీతో కూడిన రుణాల మంజూరు, ఉచితంగా పనిముట్లు సరఫరా చేయడం తమ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి భవన నిర్మానానికి నిధులు కేటాయింపు, ప్రభుత్వ కాంటాక్ట్ పనుల్లో అసోసియేషన్ సభ్యులకు ప్రాధాన్యతనివ్వడం వంటివి చేపట్టాలని కోకారు. ఈకార్యమ్రంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు షబ్బీర్, కార్యదర్శి మహేష్, సభ్యులు నారాయణ, హరిబాబు,దేవేంద్ర, విజయ్, కృష్ణ, రవి, కిరణ్‌కుమార్, వినోద్‌లతోపాటు ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్లు పాల్గొనా న్నరు.

## శ్రావణ సహకార డిపాజిట్ పథకం సద్వినియోగం

– డిపాజిట్లపై 8.30 శాతం వడ్డీ

– డిసిసిబి గిరింపేట బ్రాంచ్ మేనేజర్ రఘుబాబు

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకుని చిత్తూరు కేంద్ర సహకార బ్యాంకు 'శ్రావణ సహకార డిపాజిట్ పథకం'ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గిరింపేట డిసిసిబి శాఖ మేనేజర్ రఘుబాబు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా డిపాజిట్ దారులకు ఆకర్షణీయమైన వడ్డీతో పాటు సురక్షిత పెట్టుబడి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. 456 రోజుల కాలపరిమితితో రూపొందించిన ఈ ప్రత్యేక శ్రావణ సహకార డిపాజిట్ పథకం ఈ ఏడాదది సెప్టెంబర్ 30వ తేదీ వరకు అందుబాటులో వుంటుందన్నారు. ఈ పథకంలో సాధారణ ఖాతాదారులకు 7.60 శాతం, 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు 8.20 శాతం, 80 సంవత్సరాలు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.30 శాతం వార్షిక వడ్డీ అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై నెలవారీ లేదా త్రైమాసిక వడ్డీ పొందే అవకాశం వుండటంతో పాటు బ్యాంకు నిబంధనలకు లోబడి డిపాజిట్లపై రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

– కలెక్టర్ సుమిత్‌కుమార్



**చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు హాజరు అవుతారని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకుని సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## విద్యార్థినులకు క్రీడాకిట్లు పంపిణీ

**కుప్పం,ఆగస్టు30 ప్రభాతవార్త:**




జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకుని కుప్పం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో గుడుపల్లె కసూ ్తరిబా గురుకులం, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థినులకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ క్రీడా పోటీలు, తెలుగుభాష పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్ బహుమతులు అందించారు.ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు రుక్మిణి, పిడి స్వాతిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీప్రియ, ఎస్ఎంసి ఛైర్మన్ రామచంద్ర, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సెల్వం, డైరెక్టర్ జయరాంనాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 30 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం తెలిపారు. కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిం చడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్‌గా మన్మధ ఎంపిక



**చిట్వేలి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** జిల్లాల వారీగా ఎంపిక చేసిన మెగా యూత్ ఫోర్స్ జాబితాలో కడప జిల్లా నుంచి రైల్వే కోడూరు నియోజకవర్గానికి గాను చిట్వేలి మండలం రాజుకుంట గ్రామానికి చెందిన మద్దూరి మన్మధకు అవకాశం లభించింది. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పార్టీ కార్యాలయం నుంచి విడుదలైన జాబితాలో తనకు చోటు లభించింది. తన సేవలను గుర్తించి తనకు అవకాశం కల్పించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. మెగా సేవ కార్యక్రమాలను, జనసేన పార్టీ విధి విధానాలను విజయవంతం చేయడంలో తన శక్తి మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మద్దూరి మన్మధ తెలిపారు. సామాజిక మాధ్యమం వేదికగా మన్మధకు మిత్రులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు

## మానవత శాఖ నూతన కార్యవర్గం ఎంపిక



**చిట్వేలి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** చిట్వేలి మానవతా శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సాయి వికాస్ పాఠశాల నందు ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈరోజు జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షులుగా దొండ్ల వాగు శ్రీనివాసులు, కార్యదర్శిగా రామిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, ట్రెజరర్ తిరుమల రెడ్డి, ఆత్మీయ సహకార అధ్యక్షులుగా చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, గౌరవ డైరెక్టర్గా తిరుమల విశ్వనాథం ,చైర్మన్ గా సమ్మెట వీరాంజనేయులు, కో చైర్మన్ కుంభగిరి ముని రావు, కో కన్వీనర్ కరీం బాయి సాయిరాం, మరియు అడ్వైజర్ బోర్డ్, డైరెక్టర్ బోర్డ్,సభ్యులుగా 20 మందిని ఎన్నుకోవడం జరిగింది. మానవత సేవా కార్యక్రమాలను విస్తరింపజేసి, అభాగ్యులకు సహాయ సహకారాలు అందిస్తూ సంస్థ లావాదేవీలలో పారదర్శకంగా ఉంటామని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. అలాగే సభ్యత నమోదు మరింత విస్తరింపజేసి, పేదలకు సహాయం సహకారాలు అందించాలని నూతన కార్యవర్గానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కట్టా రామ్మోహన్ రావు, చౌడవరం మురళి రెడ్డి, కావేరి చంద్ర, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏ గున్నయ్య మృతి!

-రెవెన్యూశాఖ రూ.25 వేలు సహాయం



**తొట్టంబేడు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** తొట్టంబేడు మండలం గౌడమాల గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ) మట్టిగుంట గున్నయ్య (50) అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గున్నయ్య మృతదేహానికి ఆదివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు రెవెన్యూ సిబ్బంది హాజరై నివాళులర్పించారు. వీఆర్ఏగా గౌడమాల గ్రామంలో గున్నయ్య ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహించారు. గ్రామంలో ఏ పని ఉన్నా ముందుండేవారని, అలాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మృతి చెందిన వీఆర్ఏ కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.25 వేల నగదును తహసిల్దార్ భారతి అందజేశారు. మృతుని భార్యను ఓదార్చి, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కన్నయ్య, తోటి వీఆర్ఏలు భవాని, హరి, శివ, మణి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర హృదయంతో భక్తుల అగ్నిగుండ ప్రవేశం



**చంద్రగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** 18 రోజుల మహాభారత ఉత్సవాలలో 18వ రోజున ఆదివారం ద్రౌపథిమాత అగ్నిగుండ ప్రవేశం సందర్భంగా భక్తులు పవిత్ర హృదయంతో అమ్మవారి వెంట నడిచారు. భక్తులు కంకణదారులై పవిత్ర జలాలతో స్నానమాచారించి, తడి దుస్తులతో కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారితో కలసి అగ్నిగుండ ప్రవేశం చేయడం ద్వారా తమ కోర్కెలు నెరవేరగలవని మొక్కులు తీర్చుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. ఇందులో భాగంగా అగ్నిగుండ ప్రవేశానికి పెద్దఎత్తున భక్తులు కంకణాలు ధరించి గోవింద నామస్మరణల నడుమ అగ్నిగుండ ప్రవేశం చేశారు.

## సిఎంను కలసిన ఎంజిఎం డైరెక్టర్



**తొట్టంబేడు,ఆగస్టు 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ఓ కళ్యాణ మహోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాగా ఎంజిఎం హాస్పిటల్ డైరెక్టర్ మయూర్ కుటుంబసభ్యులతో కలసినారు. ఈ సందర్భంగా ఎంజిఎం సంస్థల అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి వాకబు చేసారు. ఈ సందర్భంగా గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్యలు వారి పిల్లలను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. వారితో పాటు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

## దాసుకుప్పం బైపాస్ రోడ్డు మంజూరు చేయండి సార్...

సీఎంని కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన సత్యవేడు మండల పరిధిలోని దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమమవుతోంది. బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని కలసి వినతిపత్రం సమర్పించారు. దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు, ప్రయాణ సమయం తగ్గి, స్థానికంగా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ అంశంపై తిరుపతి జిల్లా కలెక్టర్‌కి తెలియజేసి దాసుకుప్పం బైపాస్ రోడ్డు మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సానుకూలస్పందనతో సత్యవేడు నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించనుండడం ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగా భావిస్తున్నారు.

## ఐక్యతే మన బలం...జనసేన బలోపేతమే లక్ష్యం



**సత్యవేడు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** సత్యవేడు మండలంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో సత్యవేడు హెడ్ క్వార్టర్స్ లో జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి కుప్పుల లావణ్య కుమార్ ఆదేశాల మేరకు సత్యవేడు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కూరకుల రూపేష్ ఆధ్వర్యంలో ఈ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సెప్టెంబరు 2న ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను సత్యవేడు మండల వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జనజసేన నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా, సమిష్టిగా ఒకే కుటుంబ సభ్యుల్లా కలసి పవన్‌కల్యాణ్‌జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. అదే విధంగా పార్టీలో విబేధాలకు తావు లేకుండా వ్యక్తిగత అభిప్రాయాలు, విబేధాలు పక్కనపెట్టి పార్టీ ప్రయోజనాలే పరమావధిగా ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా పని చేయాలని నాయకులు స్పష్టం చేశారు. ఇకపై మండలంలోని జనసేన నాయకులు, మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, టౌన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఒకే లక్ష్యం జనసేన పార్టీ బలోపేతం అనే ధ్యేయంతో ఐక్యంగా ముందుకు సాగాలని సంకల్పించారు. కార్యక్రమంలోజనసేన మండల కమిటీ నాయకులు, జనరల్ సెక్రటరీలు కుమార్, జ్యోతీశ్వర్, మునిశేఖర్, సెక్రటరీలు జ్యోతి, పవన్ కల్యాణ్, సతీష్, శీను, టౌన్ ప్రెసిడెంట్ దుర్గం మణి, సీనియర్ నాయకులు బాలమురళి, టౌన్ నాయకులు డిల్లీబాబు, మదనంబేడు జనసేన పార్టీ అధ్యక్షుడు వాడదల రాజేష్, అప్పు, పాలగుంట శివకుమార్, మల్లవారిపాళెం ఈస్ట్ రామచంద్రపురం ఏ.రఘు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ సమస్యలపై సిఎంకు మొర



**తొట్టంబేడు,ఆగస్టు 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ఓ వివాహ వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంజిఎం హెలిపాడ్ వద్ద శ్రీకాళహస్తీశ్వరాలయ దర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ఆలయానికి సంబందించిన సమస్యల నివేదికను అందించారు. ఈ సందర్భంగా సమస్యలకు సంబంధించి ముఖ్యమంత్రి అక్కడే ఉన్న శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డితో కూడా చర్చించారు. ఆదివారం వచ్చిన ముఖ్యమంత్రి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ఆలయ ఇఓ బికె వెంకటేశులు, వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు ఏర్పాటు చేసారుఅలాగే స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ భక్తుల సదుపాయాలకు సంబంధించి పలు అంశాలపై చోటు చేసుకున్న ప్రతిష్టంభన సిఎం దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా ఆలయానికి పడమర గొడ్డెరు ఉందనిఈ కాలువపై రోడ్డు నిర్మిస్తే కాలువను రక్షించబడుతుందని అలాగే భక్తుల వాహనాలకు రహదారి ఏర్పడుతుందని ఇందుకు సంబంధితశాఖ నుంచి అనుమతి అవసరం అని వివరించారు. ఇందుకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల నుంచి అనుమతి అవసరం అన్నారు.ఈ నిర్మాణం పూర్తి అయితే ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ట్రాఫిక్ సమస్య పరిష్కారమౌతుందన్నారు.రవాణ వ్యవస్థ సులభతరం అవుతుందని వివరించారు.ఈ సమస్యకు సంబంధించి ముఖ్యమంత్రి పక్కనే ఉన్న ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డితో చర్చించారు. ఆయన ఇప్పటికే సంబంధిత అధికారులతోచర్చించినట్లు వివరించారు.

## ధుర్యోధన వధకు పోటెత్తిన జన సందోహం



**చంద్రగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మహాభారత కురుక్షేత్ర మహా సంగ్రామ ఘట్టంలో చివరి మజిలీ ధుర్యోధన వధ ఆదివారం పోటెత్తిన జన సందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. చారిత్రాత్మక చంద్రగిరిలో మహాభారత ఉత్సవాలను పగటిపూట హరికధ భాగవతారిణి జి.గీతావాణి, రాత్రి నాటకములు శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి, మించల ప్రవీణ్‌కుమార్ చంద్రగిరి వారి బృందంచే, దాతల సహకారంతో పినపెద్ద విరూపాక్షి శంకర్ రెడ్డి వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దివంగత సి.వెంకట రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కొత్తపాటి కోటిరెడ్డి, మాజీ పినపెద్ద రామచంద్రారెడ్డి



జ్ఞాపకార్థం హేమనారాయణ రెడ్డి, దివంగత పాదిరి నాగరాజ రెడ్డి జ్ఞాపకార్థం భార్య మాజీ సర్పంచ్ పాదిరి ఉమామహేశ్వరి ధుర్యోధన వధ కార్యక్రమానికి ఉభయదారులుగా వ్యవహరించారు. భగభగమండుతున్న ఎండను సైతం లెక్క చేయక భక్తులు ధుర్యోధన వధ నాటకాన్ని వీక్షించడంలో నిమగ్నమయ్యారు. నీటి మడుగులో దాగివున్న ధుర్యోధనుడిని వెలికి రప్పించి యుద్ధంలో భీమసేనుడు వధించిన నాటకం ఆద్యంతం ఆకట్టుకున్నది.

## సెప్టెంబరు 1న ఆరేటమ్మకు పాలాభిషేకం

-9వ తేదీ గంగజాతర

**పుత్తూరురూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలో వెలసిన గ్రామదేవత, ఆరేటమ్మకు, సెప్టెంబరు 1వ తేదీ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. 1వ తేదీ మంగళవారం వేకువ జామున 5 గంటల నుంచి 11 గంటల వరకు భక్తుల స్వహస్తాలతో పూలాభిషేకం అనంతరం అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజా కార్యక్రమం ఉంటుందని, అలాగే సాయంత్రం ప్రత్యేక పుష్పాలతో మంగళ వాయిద్యాలు నడుమ విద్యుత్ దీపాలంకరణతో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం అర్ధరాత్రి పైన గ్రామ దేవత పిడికిలి గంగమ్మ, గంగజాతర చాటింపు కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. 6వ తేదీ నుంచి 8 వరకు పురవీధుల్లో గెరిగె ఊరేగింపు, 8వ తేదీ మంగళవారం రాత్రి 9 గంటల నుంచి చాటు బండి ఊరేగింపు, 9న బుధవారం గంగజాతర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 6న సత్యవేడులో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రథమ మహాసభలు

**నాగలాపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**




నాగలాపురం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కాలనీలో గోడపత్రికలను ఏఐకేఎంఎస్ నాయకులు ఆవిష్కరించారు. నాగలాపురం మండల కార్యదర్శి మురుగేషన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రోజువారి రైతు కూలీలు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన రైతు కూలీలు బతకలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు పాటూరి వెంకటరత్నం మాట్లాడుతూ రైతు కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏఐకేఎంఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహా సభల్లో రైతు కూలీల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. సత్యవేడులో జరిగే ఏఐకేఎంఎస్ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రజా సంఘాలు, రైతులు, కూలీలు, యువత సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దక్షిణామూర్తి సుబ్బమ్మ, జయ, ప్రమీల, చారుమతి, ప్రత్యూష, మురుగేషన్, మన్మదన్, సాంబ, లక్ష్మి, కర్పగం, సుమతి, గోవిందమ్మ, పొన్నూరు పుంగవనం, వనిత, దైవానమ్మ, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మెలగండి...

మంచివారుగా గుర్తింపు తెచ్చుకోండి



**రేణిగుంట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** రేణిగుంట పట్టణ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడినా ఉపేక్షిం చేది లేదని అర్బన్ ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ మేరకు రేణిగుంట పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానితుల జాబితాలో ఉన్న వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఆదివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అర్బన్ ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు ఇకపై ఎటువంటి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని తెలిపారు.

## యోగాతో మనిషి జీవన ప్రమాణం మెరుగు

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** యోగాతో మనిషి ఆరోగ్యం నిండు నూరేళ్లు అని ప్రముఖ యోగ మాస్టర్ డాక్టర్ ప్రతాప్ అన్నారు. తిరుపతి ఆఫీసర్స్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె మోహన్ రెడ్డి, కార్యవర్గం ఆధ్వర్యంలో నెలరోజులపాటు జరిగిన యోగ శిక్షణ తరగతులు ఘనంగా ముగిసాయి. యోగ మాస్టర్ డాక్టర్ ప్రతాప్ క్లబ్ అసోసియేషన్ నేతలు, కార్యవర్గానికి యోగ శిక్షణ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం డాక్టర్ ప్రతాప్ ను అసోసియేషన్ నేతలు, కార్యవర్గం, సభ్యులు ఘనంగా సన్మానించారు. క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 6:30 గంటల నుండి 7.15 గంటల వరకు ప్రతిరోజు యోగ కార్యక్రమం ఉంటుందని, అలాగే టిటిడి సెంట్రల్ హాస్పిటల్ లో యోగా థెరపిస్టుగా, శ్వేత, ఎస్వీ యూనివర్సిటీలో యోగా టీచర్ గా పనిచేసిన యోగా మాస్టర్ డాక్టర్ ప్రతాప్ సేవలను అసోసియేషన్

# కోటి రూపాయల నిధులతో...ఆలయానికి ముఖద్వారం నిర్మాణం - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



బాలాయపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి కోటి రూపాయల సొంత నిధులతో ముఖద్వారాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సింధులు తెలిపారు. మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శ్రీఆదిలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా బాలాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు కార్యక్రమాల్లో పాల్గొని అభివృద్ధి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ అర్చకులు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. మాట్లాడుతూ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జాతీయ రహదారి మూడు రోడ్ల కూడలి వద్ద కోటి రూపాయల సొంత నిధులతో ప్రత్యేక ముఖద్వారం ఏర్పాటు చేయడంతో పాటు శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయానికి ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి మరింత వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమ్మవారి ఆలయ పురం నిర్మాణ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కావాలని ఆయన ఈ సందర్భంగా కోరుకున్నారు.

## శివయ్య సేవలో మంతెన సత్యనారాయణ



శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ప్రకృతి వైద్యనిపుణుడు, ప్రభుత్వ సలహాదారు మ ంతెన సత్యనారాయణ పాల్గొన్నారు. ఆదివారం ఆయన వాయులింగేశ్వరుని దర్శనానికి రాగా ఆయనకు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. వేదపండితులతో ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి ఆలయ ఇఓ బికె వెంకటేశులు ఆదేశాలతో స్వాగతించారు. ప్రకృతి వైద్యరంగంలో తనదైన శైలిలో జనాన్ని చైతన్య పరుస్తున్న మంతెన సత్యనారాయణను చేసిన భక్తులు వారితో పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఆయనకు స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్లతోపాటు దక్షిణామూర్తి,మృత్యుంజయస్వామిలను దర్శించుకున్న ఆయనకు ఇఓ బికె వెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.మంతెన సత్యనారాయణతో పాటు వారి సహచరులున్నారు. దర్శన ఏర్పాట్లను ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్‌ఇన్స్పెక్టర్ వెంకటస్వామి పర్యవేక్షించారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ధర్మకర్తల మండలి సభ్యురాలు బిరేణుకమ్మ ఉన్నారు.

## ముఖ్యమంత్రికి ఘనస్వాగతం



తొట్టంబేడు,ఆగస్టు 30 ప్రభాతవార్త: మండలంలోని కళ్యాణమండపంలో ఓ వివాహ మహోత్సవానికి హాజరవటానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎంజిఎం(సిఆర్ఎన్ కండ్రిగ)లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద పరిమిత నాయకులు అధికారులతో స్వాగతం ఏర్పాటు చేసారు.ఆదివారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి స్వాగత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు సారధ్యంలో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్లో రాగా ఆయనకు మొదట జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. తరువాత శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రికి శాలువ కప్పి స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్క నాయకుని పలకరిస్తూ వారిచే స్వాగతం అందుకున్నారు.హెలిపాడ్ వద్ద ఎంఎల్ఏలను మాత్రమే అనుమతిం చారు. దాంతో తిరుపతిజిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్‌గోవిందరావు, శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి,సత్యవేడు శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం, సూళూరుపేట ఎంఎల్ఏ నెలవల జయశ్రీ,నగరి ఎంఎల్ఏ గాలి భానుప్రకాష్‌రెడ్డి, తుడా చైర్మెన్ డాలర్ దివాకర్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, తిరుపతి నగర పాలక సంస్థ చైర్మెన్ జయకృష్ణ, తిరుపతి పట్టణ పార్టీ అధ్యక్షుడు జేబి శ్రీనివాస్, నరసింహా యాదవ్, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ఎస్‌విబిసి చైర్మెన్ శ్రీధర్‌వర్మ,మాజీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, వివిధ కార్పొరేషన్ చైర్మెన్లు డైరెక్టర్లు సంబంధిత అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ బికె వెంకటేశులు, ఆలయ వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## కరుణించు వరుణదేవుడా!

### వానలు కురిపించాలని కారీరిష్టి వరుణజపం



తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం, దేశంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో టిటిడి కారీరిష్టి యాగం, వరుణజపం చేపట్టింది. పర్జన్యశాంతి హోమాలకు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, ప్రాయశ్చిత్త హోమం చేపట్టారు.

## దేశ ప్రజలకు స్వామి ఆశీస్సులు ఉండాలి

### -బిజెపి చీఫ్ మాధవ్



తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి: దేశ ప్రజలకు స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించడం జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబ సభ్యులు ,పార్టీ నాయకులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, బిజెపి నేతలు కోలా ఆనంద్, రమేష్ నాయుడు, సురేంద్ర నాయుడు, సామంచి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో... దీర్ఘకాలిక సమస్యకు ముగింపు

### -తిరుపతిలో మరో సులభకాంప్లెక్స్



తిరుపతి,ఆగస్టు 30ప్రభాతవార్త: యాత్రాస్థలం, ఆధ్యాత్మికనగరం తిరుపతిలో వ్యాపారకూడళ్ళు ప్రాంతాల్లో యాత్రికులు, నగరవాసులకు అత్యవసరాలైన మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. ఈ ప్రాంతంలో ఏదేని వ్యాపార.పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక పర్వదినాల్లో వ్యాపారాలకోసం, కొనుగోళ్ళకోసం జనం వచ్చినా గంటలతరబడి మూత్రవిసర్జనకు ఇబ్బందులే. దీన్ని గమనించిన 25వ వార్డు కార్పొరేటర్,టిడిపినేత కె.నరసింహ గాంధీరోడ్డుప్రాంతంలో సులభ కాంప్లెక్స్ కోసం ప్రయత్నాలు చేశారు. చివరకు కౌన్సిల్ ముగిసిన తరువాత ఆ పోరాటాన్ని సాగించడంతో అధికారులు స్పందించారు. ఎట్టకేలకు గాంధీరోడ్డులో స్వచ్ఛభారత్ మిషన్ నిధులు సుమారు 10లక్షలు రూపాయలు విడుదలతో ఆదివారం భూమి పూజ జరిగింది. ఈ భూమి పూజ లో కూటమి నాయకులు మాజీ కార్పొరేటర్ కె.నరసింహ, క్లస్టర్ ఇన్‌చార్జి బుల్లెట్ రమణ, వరప్రసాద్, కూరపాటి సురేష్, కుప్పయ్య, జగదీశ్‌రెడ్డి,సునీల్‌చక్రవర్తి తదితరలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 4న గోకులాష్టమి వేడుకలు



తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి: వేంకటేశ్వర గోసంరక్షణశాలలో సెప్టెంబరు 4న గోకులాష్టమి వేడుకలను నిర్వహించనున్నారు. శ్రీకృష్ణ జన్మదిన వేడుకలకు గోసంరక్షణశాల ఆధ్యాత్మిక వేదికగా నిలవనుంది. భక్తిభావాన్ని పెంపొందించేలా గోపూజతో పాటు వేద పఠనం, భజనలు, కోలాటాలు, సంకీర్తనలు, హరికథ తదితర కార్యక్రమాలను టిటిడి నిర్వహించనుంది. గోపాలకృష్ణుని జన్మదినమైన గోకులాష్టమికి గోసంరక్షణశాలలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. సనాతన ధర్మంలో గోమాతను పవిత్రంగా భావిస్తూ గోసేవ, గోపూజలకు విశిష్ట స్థానం కల్పించారు. ఈ సంప్రదాయాన్ని భక్తుల్లో మరింతగా పెంపొందించే ఉద్దేశంతో టిటిడి ప్రతి ఏటా గోకులాష్టమి వేడుకలను నిర్వహిస్తోంది. భక్తులు గోవులకు బెల్లం, బియ్యం, పశుగ్రాసం అందించి గోసేవలో భాగస్వాములు కావచ్చు.

# సూళ్ళూరుపేట డివిజన్

## కుటుంబానికి ఆర్థిక సహాయం



బాలాయపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: పట్టణంలోని సుబ్రహ్మణ్యం తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నాడంతో స్నేహితులు ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. లక్కమనేని కోటేశ్వరరావు, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, జ్యోతి ప్రసాదు, నాగరాజు అందరం కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సుబ్రహ్మణ్యం అన్నివేళలా ఆదుకుంటామని స్నేహితులు ప్రకటించారు.

## విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న నేదురుమల్లి



బాలాయపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: మండలం పారవోలు గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెంచమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. రాంకుమార్‌రెడ్డికి గిరిజన నృత్యాలు, మేళాలతో ఘనంగా గ్రామస్తులు స్వాగతం పలికారు. చంచమ్మ అమ్మవారి తీర్థ ప్రసాదాలను పురోహితులు అందజేశారు. చెంచమ్మ ఆలయం విశిష్టత గురించి గ్రామస్తులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కలిసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఆదివారం జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను స్థానిక ఎమ్మెల్యేనెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో పాటు ఆయన తండ్రి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సీఎంను కలిశారు.

## అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం



సూళ్లూరుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త: శ్రీ చెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం 1,01,116 రూపాయల విరాళం అందింది.హైదరాబాద్‌కు చెందిన అమ్మణ్ణి భక్తులుపీకే జ్యూటేశ్వరరావు ఉమాదేవి దంపతులు ఈ విరాళ మొత్తాన్ని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బి ప్రసన్నలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమల సుధాకర్ రెడ్డి, పామూరు మునిస్వామి, పోలూరు సుబ్రహ్మణ్యం, వేమన బోయిన సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన ముందస్తు వేడుకలు

### - ఘనంగా మెగా రక్తదాన శిబిరం

దొరవారిసత్రం, ఆగస్టు 30 ప్రభాతవార్త: మండలంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన ముందస్తు వేడుకల సందర్భంగా భారీ మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జనసేన నాయకుడు ఏంబేటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నోవా బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకుడు షేక్ మాభాష హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ మాభాష మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో రక్తం అందక ఒక్క ప్రాణం కూడా పోకూడదు అన్న మాటలను ఆదర్శంగా తీసుకొని ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానాలన్నింటిలో కెల్లా రక్తదానం అత్యంత పవిత్రమైనదని, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి మనం ఇచ్చే రక్తం పునర్జన్మను ఇస్తుందన్నారు. సమాజ సేవలో జనసేన కార్యకర్తలు, మెగా అభిమానులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఈ ప్రాణదాన కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రతీ ఒక్క రక్తదాతకూ ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆవుల దాస్, వీర మహిళ సుజాత, కళ్యాణ్, సనత్ కుమార్, దొడ్డి శరత్ కుమార్, డమయి కార్తీక్ ఎలింబెటి ఉదయ్ రాజ్, దినేష్, అఖిల్, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన బ్రహ్మోత్సవ ఏర్పాట్లు





కాణిపాకం, ఆగస్టు 30 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో సెప్టెంబర్ 14 నుండి జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలకు దేవస్థానం వద్ద ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. దేవస్థానంలో సెప్టెంబర్ 14 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతిఏటా 21 రోజులు పాటు జరిగే ఈఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. బ్రహోత్సవాల నిర్వహణ గడువు దగ్గర పడుతుండడంతో ఆలయ అధికారులు ఏర్పాట్లును యుద్ధప్రాతిపదిక సాగిస్తున్నారు. ఈమేరకు ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలకు రంగులు వేయడం పనులు దాదాపుగా పూర్తయ్యాయి. అలాగే ప్రధాన ఆలయం లోని అన్వేటిమండపం, అలంకార మండపం, సుపథమండపం, తదితర ప్రాంతాలలో రంగవల్లులను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. బ్రహ్మోత్సవాల ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ఫైవుండ్,



ఎలక్ట్రికల్ ఆర్చిలను సిద్ధం చేస్తున్నారు. ఈఆర్చిలకు పెయింట్ వేసే పనులు యుద్ధ ప్రాదికన సాగుతున్నాయి.బ్రహ్మోత్సవాలకు ముందుగానే ఏర్పాట్లు అన్ని పూర్తి చేసేందుకు ఆలయ ఇంజనీరింగ్ అధికారులు పనులను చురుగ్గా నిర్వహిస్తున్నారు..

# శతాబ్ది ఉత్సవాలు కొత్త కమిటి సారధ్యంలోనే జరపాలి



శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడులో వెలసిన వ్యాసాశ్రమం వివాదాలకు సంబంధించి ఆదివారం శ్రీకాళహస్తికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తెచ్చారు.ఆశ్రమ పూర్వవిద్యార్థి శ్రీనివాసమంగాపురం, లలిత పీఠం పీఠాధితపతి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్‌లు సిఎంను కలసి చర్చించారు.ఈ సందర్భంగా ఆశ్రమంకు సంబంధించి ముఖ్యమంత్రి స్పందనకు పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి ధన్యవాదాలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆశ్రమ సమస్యకు సంబంధించి ముఖ్యమంత్రి అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌తో సమస్యను ఎందుకు సాగదీస్తున్నారంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి, కోలా ఆనంద్‌లు సిఎంకు పరిస్థితి వివరించారు. ఆశ్రమాన్ని సుమారు వంద సంవత్సరాల క్రితం మళయాల సద్గురు స్వామి స్థాపించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన భక్తులకు నిలయంగా ఉండేదన్నారు.అయితే నేడు ఆశ్రమంలో పీఠాధిపతి పరిపూర్ణానందగిరి పీఠాధిపతి అయిన తరువాత ధార్మిక కార్యక్రమాలు సజావుగా సాగేవని అయితే ఆయన తమ్ముడు శ్రీనివాసులురెడ్డి, బంధువు అమర్‌నాథ్‌రెడ్డిలు ప్రవేశించిన తరువాత వివాదాలకు నిలయంగామారిందని,ఆశ్రమ ఆస్తుల్ని అమ్ముకుంటూ సామాన్యభక్తులకు దూరమౌతూ వచ్చారన్నారు. వ్యాసాశ్రమ స్థాపకులు నిమించిన కమిటిని తుంగలో తొక్కారని అశ్రమంను ఓ ప్రైవేటు ఆస్తిగా మలచుకున్నారని ఆశ్రమానికి భక్తి భావంతో భక్తులు సమర్పించిన భూములను తమ సొంత ఆస్తుల్లా పంచుకొని అమ్ముకుంటూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఆశ్రమం పీఠాధిపతికిగా పరిపూర్ణానందగిరిస్వామి కొనసాగటానికి తమకు అభ్యంతరం లేదని అయితే ఆశ్రమ వాతావరణాన్ని కలుషితం చేస్తూ పలు వివాదాలకు నిలయంగా మారిన శ్రీనివాసులురెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డిలు ఉండకూడదని వారిని తొలగించి ప్రభుత్వం కమిటిని నియమించాలని సిఎంను కోరారు. ఆశ్రమంపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలని 'శతాబ్ది ఉత్సవాలు' కొత్త కమిటి పర్యవేక్షణలోనే సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అభ్యర్థించగా సుముఖంగా స్పందించారు. జిల్లా కలెక్టర్‌ను పర్యవేక్షించి పరిష్కరించాలని ఆదేశించారు.

## సీఎం స్వాగతం పలికిన చలపతి నాయుడు

శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం శ్రీకాళహస్తి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. హెలిప్యాడ్ వద్ద ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు ప్రముఖంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు ముఖ్యమంత్రితో ముచ్చటించారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోసంరక్షణకు విరాళం



శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న గోశాలకు నెల్లూరు వాసులు విరాళం అందించారు. ఆదివారం నెల్లూరుకు చెందిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గత కొంత కాలంగా శ్రీజ్ఞాన ప్రసూ నాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకునే భక్తులు ప్రతి సారి భరద్వాజతీర్థంలోని గోశాలలో గోవులకు మేత వేయటం పూజలు చేయటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ గోశాలలో గోవులకు సేవలందించుటకు విరాళం అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.50వేలు గోసంరక్షణకు అందించారు. వారికిఆ లయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

## గిరిజనులకు నిత్యావసర సరకులు



శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త: పట్టణంలోని సంతమైదానంలోని గిరిజనులకు జనసేన నాయకులు ఆదివారం నిత్యావసర సరకులు అందించారు. ఆదివారం జనసేనకు చెందిన పేట బ్రదర్స్ సంతమైదానంలోని గిరిజన కాలనీలో నివాసముంటున్న కుటుంబాలకు నెలకు సరిపడ్డ నిత్యావసర సరకులను అందించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటమే లక్ష్యంగా దిశ దెశ నిర్దేశం చేస్తున్నారని ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, కళ్ళిపూడి వెంకటేష్, గంధం శ్రీను, మణి, మహేష్,ఆరీఫ్ నవీన్,దఇవాకర్,ముని,చంద్ర,యుగంధర్, జాని,వీరమహిళలు, టౌన్‌బ్యాంకుడైరెక్టర్ కవితలు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**విజయపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మండలంలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన ప్రకాష్‌యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఆర్.కె.రోజా సమక్షంలో ఆదివారం సుమారు 30 మంది తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులకు తాను ఎల్లపుడూ అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఎన్నికలపుడు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చకుండా మోసం చేసిందని ఆరోపించారు. వైసిపి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. గ్రామాల్లో రోడ్లు, విద్య, వైద్యం వంటి అభివృద్ధి, సంక్షేమ పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన ఘనత వైసిపికి దక్కుతుందన్నారు. దురదృష్టవశాత్తూ గత ఎన్నికల్లో ఓటమి చెందామన్నారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో పేదలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందలేదన్నారు. ఇప్పటికపుడు ఎన్నికలు జరిగితే వైసిపికి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శివరాజు, శేఖరరాజు, గుణశేఖర్ రెడ్డి, మంజు బాలాజీ, చెంచువరప్రసాద్, ప్రసన్నకుమార్, పరంధామయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో చెన్నై వైద్యులు



శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తి -చెన్నై మార్గంలో నిర్మించిన షిరిడి సాయి మందిరంలో వవెలసిన సాయినాధుడు మహిమాన్వితుడని కోరిన కోర్కెలను తీర్చే నాధుడని చెన్నైకు చెందిన డాక్టర్ సిహెచ్ కృష్ణయ్య ఆదివారం వివరించారు. చెన్నై చిత్రాస్ ఆసుపత్రిలో పని చేస్తున్న ఆల్ ఇండియా గోల్డ్ మెడిలిస్ట్ కృష్ణయ్య కుటుంబసభ్యులతో కలసి సాయినాధుని దర్శించుకున్నారు. వీరికి బిజెపి నాయకుడు గరికపాటి రమేష్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలో సాయినాధుని దర్శించుకొని పూజలు జరిపించుకున్న వారికి పూజారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆశీర్వదించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ తాను గతంలో ఇక్కడకు వచ్చి దర్శించుకొని మొక్కుకున్నానని అయితే ఇక్కడి సాయినాధుడు వరాలిచ్చే ప్రత్యక్ష దైవమన్నారు.పాతికేళ్ళుగా ఈ ఆలయం భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటం అభినందనీయం అన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన భూమన, బియ్యపు



శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తి_చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బత్తిరెడ్డి కుమారుడు నిఖిల్ కుమార్‌రెడ్డి ప్రబంధల వివాహ రిసెప్షన్ వేడుకను కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకకు తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన వెంట శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎస్‌సివినాయుడు, ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నియోజకవర్గంలోని ప్రముఖులు హాజరై అభినందనలు తెలిపారు. అనంతరం బత్తిరెడ్డి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కంతా ఉదయ్ కుమార్, పఠాన్ ఫరీద్, సాధన మున్నా రాయల్, ఆర్కాట్ శేఖర్, తదితర నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆసుపత్రిలో వృద్ధులకు పండ్లు పంపిణీ



**శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాపు నాయకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు సాధన మున్నా రాయల్ జన్మదిన వేడుకలు శనివారం శ్రీకాళహస్తిలో ఘనంగా జరిగాయి.కేవలం కేక్ కటింగ్‌లకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలతో తమ అభిమాన నేత జన్మదినాన్ని అభిమానులు జరుపుకోవడం విశేషం. మున్నా రాయల్ యువసేన ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు, వారి సహాయకులకు, వృద్ధులకు అభిమానులు స్వయంగా పండ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో మురళి, సూర్యారెడ్డి, అస్లాం, యాకుబ్, హరి, సతీష్ రాయల్, శివ రాయల్, దివ్యకాంత్, చందు తదితర యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2029లో పవన్‌నే సీఎం అభ్యర్థిగా ప్రకటించాలి

### -బలిజలకు 15 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి
### -సొంత స్థలంలో బలిజ భవన్ నిర్మాణానికి రూ.కోటి విరాళాలు



తిరుపతి విద్య, ఆగస్టు 30 ప్రభాతవార్త:
2029 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని వీర బలిజ సాంస్కృతిక పునర్జీవన శంఖారావ సభ డిమాండ్ చేసింది. ఆదివారం నిషాల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన సభలో ఏడు తీర్మానాలను ఆమోదించారు. రాయలసీమలో బలిజలు అధిక సంఖ్యలో ఉన్నందున 54 అసెంబ్లీ స్థానాల్లో కనీసం 15 స్థానాలను బలిజలకు కేటాయించాలని ప్రధాన రాజకీయ పార్టీలను కోరారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2029 ఎన్నికల్లో బలిజ సామాజిక వర్గానికి చెందిన నేతను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని సభ తీర్మానించింది. అలాగే తెలుగుదేశం పార్టీ కూడా 2029లో కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని కోరింది. 2024 ఎన్నికల సమయంలో బలిజ, కాపు వర్గాలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసింది.బలిజ, కాపు, తెలగ, తూర్పు కాపు, మున్నూరు కాపు వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని ముందుకు సాగాలని సభ పిలుపునిచ్చింది. పవన్ కల్యాణ్‌కు తమ సామాజిక వర్గం అండగా నిలవడంతో పాటు ఇతర వర్గాలను కూడా కలుపుకొని సాగాలని నిర్ణయించినట్లు అఖిల భారత కాపు చరిత్ర సంకలన సమితి కన్వీనర్ దూపం అభిమన్యు తెలిపారు.దక్షి ణ భారతదేశం, శ్రీలంకను పాలించిన బలిజ చక్రవర్తుల వారసులను సభలో సన్మానించారు. శ్రీలంకకు చెందిన క్యాండీ రాజుల వారసులు, కళ్యాణదుర్గం బలిజ సంఘం అధ్యక్షుడు బుట్నా తిమ్మరాజు, ఆయన సతీమణి ఛాయాదేవి రాజసింఘే అలియాస్ లక్ష్మీ ్మ, రాజా నవనీత, రాయదుర్గానికి చెందిన పురుషోత్తం రాజా తదితరులను సత్కరించారు.బలిజ భవన్ నిర్మాణానికి సొంతంగా స్థలం కొనుగోలు చేసి నిర్మించాలని సభ తీర్మానించింది. దీనికి మద్దతుగా ప్రణీత్ ఫౌండేషన్ రూ.50 లక్షలు, సూరా మోహన్ రూ.20 లక్షలు, వసంతం శ్రీనివాస్ రూ.25 లక్షలు, ఆమంచి స్వాములు రూ.5 లక్షలు విరాళాలు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆముదాల ప్రభాకర్, మాజీ క్రెడాయ్ అధ్యక్షుడు వసంతం శ్రీనివాసులు, చింతకాయల కృష్ణయ్య, చిన్నంగారి రమణ, మాజీ ఎమ్మెల్యే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## సి.మల్లవరంలో కాలువ పోరంబోకు కబ్జా కలకలం

### -సర్వేనెంబర్ 49లో రూ.50కోట్ల భూమి కాజేసే యత్నం
### -అధికారుల నిర్లక్ష్యంపై మనోహార్ చౌదరి మండిపాటు



తిరుపతిరూరల్, ఆగస్టు30 ప్రభాతవార్త:
తిరుపతిరూరల్ మండలం సి.మల్లవరం గ్రామంలో కాలువ పోరంబోకు భూమి ఆక్రమణ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 49లో ఉన్న కోట్ల రుపాయాల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోఫణలు గ్రామాన్ని కుదిపేస్తున్నాయి. గతంలో అధికారంలో వున్న వైయస్సార్సీపికి చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్‌లే ఈ వ్యవహారానికి కేంద్ర బిందువుగా మారారన్న విమర్శలు రాజకీయంగా వేడెక్కిస్తున్నాయి. సి.మల్లవరంలో ఆక్రమణకు గురైన కాలువ స్థలం వద్ద ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మనోహార్ చౌదరి ఘాటుగా స్పందిస్తూ... ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం మౌనంగా ఉండటం ఆశ్చర్యకరం కాదు... అనుమానాస్పదం అని మండిపడ్డారు. సర్వే నెంబర్ 49లో వున్న కాలువ స్థలం ఆక్రమణ విషయాన్ని పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికి స్పందన లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఓ వ్యక్తి కాలువ స్థలంలో సిమెంట్ రహదారి వేసి, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు సాగిస్తున్నారని మనోహార్ చౌదరి ఆరోపించారు. మిగిలిన భూమిని చదును చేసి ఆక్రమించుటకు మాజీ సర్పంచ్ భర్త ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం భూమి కబ్జా కాదని...గ్రామ భవిష్యత్తును దోచుకునే ప్రయత్నం' అంటూ హెచ్చరించారు. వెంటనే భూమిని ప్రభుత్వాధీనంలోకి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జా విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. కాలువపోరంబోకు భూమిని కాపాడే వరకు పోరాటం ఆగదని తెల్చి చెప్పారు. ఇదిలా ఉండగా గ్రామంలో ఈ వ్యవహారం ఉద్రిక్తతను పెంచుతోంది. అధికారుల నిర్లక్ష్యం...రాజకీయ ఆరోఫణలు కలిసి సి.మల్లవరం కాలువభూమి వివాదాన్ని మరింత ముదిర్చుతున్నాయి. ఇప్పుడు అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కీలకంగా మారింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మురళిరెడ్డి, నవీన్, షావలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ తిరుపతి నగర నూతన కార్యవర్గం ఎన్నిక



తిరుపతి విద్య, ఆగస్టు 30 ప్రభాతవార్త:
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తిరుపతి నగర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని నారాయణ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నగర అధ్యక్షుడిగా డా. లక్షీ ్మనారాయణ, కార్యదర్శిగా సుజిత్‌ను ఎంపిక చేశారు.నగర ఉపాధ్యక్షులుగా హుస్సేన్, నితిన్, సంయుక్త కార్యదర్శులుగా పవన్, తులసి, సాకేత్, నగర మహిళా కన్వీనర్‌గా ఉమ, జిల్లా మహిళా కన్వీనర్‌గా యోక్షి తను ఎన్నుకున్నారు. రాష్ట్రీయ కళామంచ్ కన్వీనర్‌గా వరుణ్‌సాయి, విద్యార్థి సేవా విభాగం కన్వీనర్‌గా సాయి, విద్యార్థి సేవా విభాగం మరో విభాగం కన్వీనర్‌గా జశ్వంత్, క్రీడా విభాగం కన్వీనర్‌గా విష్ణు, ప్రసార మాధ్యమాల కన్వీనర్‌గా కిరణ్, సామాజిక మాధ్యమాల కన్వీనర్‌గా రూపేష్, ఉద్యమాల కన్వీనర్‌గా స్వామి, విద్యార్థి శక్తి కన్వీనర్‌గా మోక్షి త్, సాంకేతిక విభాగం కన్వీనర్‌గా ఫయాజ్, న్యాయ విభాగం కన్వీనర్‌గా ముస్తాక్‌ను నియమించారు. నగర కార్యవర్గ సభ్యులుగా స్కంద అక్షయ్, సందీప్, యువరాజ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన నగర అధ్యక్షుడు డా. లక్షీ ్మనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారిలో దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్వామి వివేకానందుని ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థి సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.నూతన కార్యవర్గ సభ్యులు దేశం, సమాజం పట్ల అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సేవా విభాగం ప్రాంత సహ కన్వీనర్ లక్షీ ్మపతి హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## సిఎంను కలసిన శ్రీధర్ వర్మ

తొట్టంబేడు,ఆగస్టు 30 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తిలోని ఓ కళ్యాణమహోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆదివారం ఎంజిఎం హాస్పిటల్‌ఆ వరణలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్ద ఎస్‌విబిసి ఛానల్ ఛైర్మెన్‌గా నియమితులైన శ్రీదర్ వర్మ కలసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు జవాబుదారి తనంతో పనిచేసి మంచిపేరు తీసుకురావాలనిసూచించారు. ఎస్‌విబిసి అనేది భక్తి ఛానల్ ఎలాంటి వివాదాలు, విమర్శలకు అవకాశం లేకుండా పనిచేయాలని శ్రీధర్‌వర్మను సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తిరుమలేశుని ప్రసాదాలను అందించారు.



## సీఎంను కలసిన గ్రంథాలయ ఛైర్మన్

శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తిలో ఆదివారం జరిగిన ఒక వివాహ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేశారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురవారెడ్డి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి కలిశారు.